# చందాదారులకు ముఖ్యవిజ్ఞప్తి!

ఎటువంటి లాభాపేక్షా లేకుండా, కేవలం తెలుగు సాహిత్యం – ముఖ్యంగా కథాసాహిత్యం – పట్ల ఉన్న అభిమానం, అనురక్తితో **'రచన'**ను ప్రారంభించిన (డిసెంబరు, 1991) నాటి నుంచీ అవిశ్రాంతంగా పాఠకులకు అందిస్తూ రావడం జరుగుతోంది.

– గత 22 సంవత్సరాలలో మూడుసార్లు మాత్రం, తప్పనిసరి పరిస్థితులలో, పత్రిక ధరను స్వల్పంగా పెంచడం జరిగింది.

– ప్రతీసారీ, అవసరమైనా కూడా, పత్రిక ధర పెరుగుదలను రు.5/–కి మించకుండా నియంత్రించడమైనది.

- చివరిసారిగా ఐదేళ్ల క్రితం (జనవరి, 2009) పత్రిక ధరను పెంచి రు.25/– చేయడమైనది.
- గత దశాబ్ద కాలంలో అన్ని ధరలూ అనూహ్యంగా పెరిగే యన్న విషయం సర్వవిదితం.
- న్యూస్‌ప్రింట్ మొ॥ వాటి ధరలూ, ముద్రణా ఖర్చులూ, రవాణా ఖర్చులూ – ఒకటేమిటి పత్రిక నిర్వహణకు సంబంధించిన అన్నిరకాల వ్యయాలూ – కొండంతలుగా పెరిగిపోయేయి.
- చివరికి చందాదారులకు పత్రిక పంపే బ్రవున్ పేపర్ కవర్ ధర కూడా గణనీయంగా పెరిగిపోయింది.
- చందాదారులకు పంపే ప్రతి ఒక్క ప్రతికీ, అధీకృత పోస్టేజిగా రు.0–70 మాత్రమే చెల్లించాలి. అయితే అందుకు సరిపడా డినామినేషన్ స్టాంపులు పోస్టల్ డిపార్ట్ మెంట్ వారు విడుదల చేయని కారణంగా రు.0–75 చెల్లిస్తూ రావడం జరుగుతోంది. ఈ వ్యయమే నెలకి భారీగా ఉంటోంది. దీనికితోడు పోస్టేజీ కాకుండా, సర్వీసు ఛార్జీ కట్టాలి పోస్టల్ డిపార్ట్‌మెంట్ వారికి. దీని ఖరీదు మూడేళ్ల క్రితం రు.0–15 నుంచి రు.0–30కి పెరిగింది.
- ఒక్క ఊరట ఏమంటే పోస్టల్ రేట్లు మాత్రం పెరగలేదు ఇటీవలి కాలంలో! ఇకముందు పెరగవన్న ధీమా లేదు.

ఇలా చెప్పుకుంటూ పోతే చాలా రకాలుగా పత్రికా నిర్వహణా వ్యయం భారీగా పెరిగిపోయి విశ్వరూప స్థాయిని చేరుకొంది.

కర్ణుడి చావుకి కారణాలనేకం అన్నట్లుగా ఉంది పత్రికా నిర్వహణ పరిస్థితి.

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పత్రిక మనుగడ కోసం పత్రిక ధరను రు.5/– మాత్రమే పెంచుతున్నాము.

తదనుగుణంగా సబ్‌స్క్రిప్షన్ రేట్లను స్వల్పంగా సవరిస్తు న్నాము.

విదేశీ సబ్‌స్క్రిప్షన్ రేట్లను, పోస్టల్ రేట్లు పెరగని కారణంగా, యధాతథంగా ఉంచుతున్నాము.

**విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

24 సంచికలకు :: రు. 700 మాత్రమే!
(రు. 20 ఆదా!)

36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!
(రు. 30 ఆదా!)

48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!
(రు. 40 ఆదా!)

60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!
(రు. 50 ఆదా!)

100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!
(రు. 200 ఆదా!)

జీవిత చందా : రు. 7000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు : (మార్పులేదు)**

**సర్‌ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

**గమనిక :**

- ప్రస్తుత స్వదేశీ చందాదారుల కాలపరిమితిలో మార్పు ఉండదు. చందా పొడిగించుకునేటప్పుడు మాత్రం కొత్త రేట్లు వర్తిస్తాయి.
- సవరించిన రేట్లు **డిసెంబరు, 2013** సంచిక నుండి అమల్లోకి వస్తాయి.
- పాత బకాయిదారులు తమ తమ బకాయిలను సవరించిన రేట్ల ప్రకారం చెల్లించాలి.
- ఇక మీదట కొత్త చందాదారులు / పొడిగింపు చందా దారులు / పాత బకాయిదారులు నవంబరు, 2013 సంచిక నుండి ప్రచురింపబడే చందా కూపన్లను మాత్రమే పూర్తిచేసి పంపాలి. పాత సంచికలలోనివి వాడరాదు.

రచనాభిమానులందరూ ఈ స్వల్పభారాన్ని భరించి పత్రిక నిరంతర ప్రచురణకు ఎప్పటిలా తమ సహకారాన్ని అందించగల రని ఆశిస్తున్నాము.

– సంపాదకుడు

# రచన ఇంటింటిపత్రిక

సంపుటి : 13
సంచిక : 8
నవంబరు : 2013

252

పేజీలు : 100
వెల : ₹ 25/-

ముఖచిత్రం : చిత్రకారుడు కరుణాకర్ :: చిత్రకారుడు : ఆనంద్ ఎ.వి.బి.ఎస్.



చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*



**సంపాదకీయం.....** 5

ప్రత్యేక రచన ::
ఎ.వి.బి.ఎస్. ఆనంద్ 33

## కథలు

చినికి చినికి గాలివాన
– ఎ.జి. కృష్ణమూర్తి 22

*మారుతున్న కుటుంబ సంబంధాల కథల పోటీలో...*
*బహుమతి పొందిన కథ...*

పురుడెవరు పోస్తారు? – ఎలక్ట్రాన్ 42

కథాపీఠం కథ ...
తాయిలం – టి.యస్. కళాధర్ 48

కథాపీఠం కథ ...
దొడ్డమ్మ ట్రంక్ పెట్టె – 'కుంతి' 52

కథాపీఠం కథ ...
శాంతి సాధనం – భమిడిపాటి గౌరీశంకర్ 58

కథాపీఠం కథ ...
అంతర్లీనం – ప్రతాప రవిశంకర్ 63

నరుడా ఏమి నీ కోరిక? – శ్రీదేవి మురళీధర్ 69

కాశీగంగ బుడ్డి – సాయిరామ్ ఆకుండి 73

*ఆహ్లాదకర కథల పోటీలో... బహుమతి పొందిన కథ...*
చిన్నారి దంపతులు – శిరంశెట్టి కాంతారావు 78

## సీరియల్ రచనలు

సరిగంగ స్నానాలు
– భాగవతుల రామారావు 85

ఆకాశవాణిలో నా అనుభవాలు
– డి. వెంకట్రామయ్య 88

అమెరి'కాకమ్మ'కబుర్లు
– వంగూరి చిట్టెన్ రాజు 95

## శీర్షికలు

ఉత్తర రచన 6

పజిలింగ్ పజిల్ – 252
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం
– వసుంధర 25

అమృతవర్షిణి – డా॥ కె.వి.రమణ 94

## అక్కడక్కడక్కడా

ఛత్ర కార్టూన్లు


**వచ్చే సంచికలో కథకులు**
**ఎ.జి. కృష్ణమూర్తి : ఐ. రాజమోహన్ :**
**టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి తదితరులు**


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్. తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

**ఈ** సంవత్సరం తెలుగు వారిని క్షోభ పెట్టిన అంశాలెన్నో... ఎన్నెన్నో... వాటిలో కొన్ని –

తెలుగు భాషలో మూడోసారి జ్ఞానపీఠ్ అవార్డు పొందిన శ్రీ రావూరి భరద్వాజగారు ఆ అవార్డును, సెలైన్ బాటిల్‌తో సహా వేదికనెక్కి, అందుకున్న కొద్ది రోజులకే మరణించడం తెలుగు భాషాభిమానులను కలచి వేసింది. ఎప్పుడు ఎదురైనా, '*ఏం శాయిగారూ! బావున్నారా?*' అంటూ నవ్వుతూ, ఆప్యాయంగా పలకరించడం 'రచన' పట్ల ఆయనకున్న అభిమానానికి తార్కాణం!

శ్రీ గిడుగు రామ్మూర్తి పంతులుగారి మనుమడు, సుప్రసిద్ధ రచయిత శ్రీ గిడుగు రాజేశ్వరరావుగారు, హైదరాబాదు రావడానికిగానూ ఢిల్లీ రెల్వే స్టేషన్‌లో రైలెక్కడానికి వెళ్లి ప్లాట్‌ఫారం మీదే మరణించడం జరిగింది. వీరి కథలు 'రచన'లో చాలా ప్రచురింపబడ్డాయి. ఎప్పుడు హైదరాబాదు వచ్చినా తప్పక కలుస్తూండే వారు.

పూర్వం ఓ జబ్బు తగ్గించడానికి చిన్నపిల్లల పొట్టల మీద అట్లకాడ కాల్చి చతురస్రాకారంలో నాలుగు వాతలు పెట్టేవారు. ఆ జబ్బు తగ్గడం ఏమోగానీ ఆ వాతలు మాత్రం ఆనాటి మూర్ఖత్వానికి చిహ్నంగా ఆ పిల్లల జీవితాంతం శాశ్వతంగా మిగిలిపోయేయి. 1940–50లలో పుట్టిన వారు ఈ నిర్ణయానికి సజీవ ప్రతీకలుగా నేటికీ మన మధ్య ఉన్నారు.

పైన చెప్పిన చందాన ఎన్నో ఏళ్లుగా రగులుతున్న మన రాష్ట్ర సమస్యకు పరిష్కారమంటూ వచ్చిన రాజకీయ నిర్ణయం ఏదో ఒక రూపంలో రాష్ట్రంలోని 'అన్ని' ప్రాంతాల సామాన్య ప్రజల పొట్టల మీద కొన్ని తరాలపాటు చెరగని గుర్తుగా మిగిలిపోతుంది. గుర్తులు లేకుండా మిగిలేది 'అన్ని' ప్రాంతాల నాయకులేనన్నది సామాన్యుడి సణుగుడు!

దీనికితోడు పై-లాన్ తుపాను... ఆ మీద వరద బీభత్సాలతో 'అన్ని' ప్రాంతాల ప్రజలూ అతలాకుతలం అయిపొయ్యేరు.

జనజీవితంలో మారుతున్న కుటుంబ సంబంధాలు అన్న విషయ ప్రాధాన్యంగా నిర్వహించిన కథల పోటీకి అందిన కథల్లో అధిక శాతం అందుకు ముఖ్య కారణంగా ఆర్థిక సంబంధాలను పేర్కొనడం విశేషం! మా కుటుంబమూ అందుకు మినహాయింపు కాకపోవడం బాధాకరం! తల్లి మొదటి సంవత్సరీకాలను – కర్మ చేసిన పెద్ద కొడుకు సంపూర్ణంగా విస్మరించిన దరిమిలా – 'కర్త'గా ఓ బ్రాహ్మణుని 'అద్దె'కు తీసుకుని, హిందూ ధర్మశాస్త్రం ప్రకారం అర్హత పొందని చిన్న కొడుకు చేత ఆ కార్యక్రమం జరిపించాల్సి వచ్చింది. ఆర్థిక సంబంధాలకు పరాకాష్ట ఇది!

ఈ సంచికలో 5 '*కథాపీఠం*' కథలు ప్రచురించాల్సి వచ్చింది గానీ స్థలాభావం కారణంగా నాలుగు మాత్రమే ప్రచురించడం జరిగింది – అందులోనూ మూడు కథలకు చిత్రరచనలు లేకుండా! వ్యక్తిగత చీకాకులతో సరైన ప్లానింగ్ లేకపోవడమే అందుకు కారణం. అంతేకానీ ఆయా కథలపట్ల నిరాదరణ కాదని మనవి!

ఇటీవలి కాలంలో '*కథాపీఠం*' పురస్కారం అందించడానికి ముందుకు వస్తున్న వారి సంఖ్య ఎక్కువ కావడమే కాకుండా వారి పురస్కారం అందజేస్తూన్న కథ ప్రచురింపబడిన 'రచన' సంచిక కాపీలను తమ బంధుమిత్రులకి పంపమంటూ ఆ పత్రికలకు సరిపడా సొమ్మును ముందుగా పంపడమనే సరికొత్త ఒరవడి మొదలైంది. ఇందుకు ఈ సంచికలో '*శ్రీ వి.వెంకట్రావు మెమోరియల్ ఫౌండేషన్*' తరఫున '*కథాపీఠం*' పురస్కారం అందించిన శ్రీ రాయప్రోలు నెహ్రూ(విశాఖ)గారు తమ వారు 40 మందికి కాపీలు పంపమనడం తాజా ఉదాహరణ!

'రచన' కథకులకి '*కథాపీఠం*' పురస్కారాలు అందిస్తున్న వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు!

శాయి

**252**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన

శ్రీ కృష్ణమూర్తిగారికి : నమస్కారం!

మీ నాల్గు కథలు ('రచన'లో) చదివాక – మీ జీవితంలోని గొప్ప అనుభవాల్ని (ఉద్యోగ), అనుభూతుల్ని (జీవిత) కాసింత కల్పన, మరింత చతురత జోడించి స్నేహ, సౌహార్ద్ర, అనురాగ, ఆప్యాయతల పరిమళాలు అద్దిన భావోద్వేగ వీచికలు మనసుకి చక్కని అనుభూతిని అందించాయి. థాంక్స్! మంచి కథలు చదివిన తృప్తి కల్గింది.

నెల నెలా యీ పున్నమి వీచికలని క్రమం తప్పక అందిస్తారని, యిన్నాళ్లు మరుగున వుండిపోయిన *(కారణం తెలియదు)* ఓ మంచి రచయిత మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లిపోరని ఆశిస్తూ...

మీ కంటే వయసులోనూ, రచయిత్రిగానూ సీనియర్‌ని అయినా... నాల్గు కథలతోనే మంచి స్థాయి, స్థానం సంపాదించుకున్న మీరు నా కథలు కొన్నైనా చదవగలిగితే, స్పందిస్తే సంతోషం...

కాపీలున్న రెండు పుస్తకాలు పంపుతున్నాను.

అందిన వైనం తెలిపితే సంతోషం... చదివి అభిప్రా యం రెండు మాటలు చెబితే మరీ సంతోషం...

శుభాభినందనలతో...

– *డి. కామేశ్వరి (హైదరాబాదు)*

మన సాహిత్య మాసపత్రిక అక్టోబర్, 2013 సంచిక (251) సౌరభాలు విరజిమ్ముకుంటూ గుబాళింపుల ఘుమఘుమలతో దసరావిందులు పంచింది.

కవర్‌పేజి రెండు ప్రక్కలా రంగురంగుల 'కరుణాకర్' ముఖపత్ర చిత్రాలు కనువిందుచేసాయని మనఃపూర్తిగా విన్నవించుకుంటున్నాను.

ఆంధ్రుల అభిమాన చిత్రకారుడు, శ్రీబాపు, వడ్డాదిగార్ల తర్వాత అంత చక్కగా కథలకే లే–అవుట్‌లు చిత్రీకరించే శ్రీ కరుణాకర్ మరణం ఎందరో రచయితలకు, ప్రచురణకర్తలకు, సంపాదకులకూ గూడా గొడ్డలిపెట్టులాంటిది. ఆయన హఠాన్మరణం మాలాంటి ఎందరో కళాభిమానులకు అశనిపాతంలా తగిలి, అంతులేని శోకాన్ని, శూన్యాన్ని మిగిల్చింది.

ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను.

ఆయన అభిమానిగా, మా 'రచన' అభిమానిగా, శాయిగారి అభిమానిగా నేను కోరుకొనేదొక్కటే!

వాహినీ బుక్స్ ద్వారా అతి చక్కటి సాహిత్య విలువలున్న గ్రంథాలను ప్రచురించిన మీరు, వీలయితే శ్రీ కరుణాకర్‌గారు వేసిన బొమ్మలను, వీలయినన్ని సేకరించి, పుస్తకముగా ప్రచురించినట్లయితే మాలాంటి కళాభిమానులకు అపురూపంగా దాచుకునే పుస్తకంగా లభ్యమవుతుంది. ఆయన ఆత్మకు కూడా శాంతి కల్గుతుంది. ఇది నా అభిప్రాయం మాత్రమే! ఎందుకంటే దీంట్లో ఉండే కష్టనష్టాలు, సాధ్యాసాధ్యాలు – నాకంటే మీకే ఎక్కువ తెలుస్తాయి. వీలయితే ఆ దృక్పథంతో ఆలోచించండి.

మరో విధంగా చెప్పాలంటే – ఈ అక్టోబరు సంచిక – రెండు వైపులా ఆయన చిత్రించిన చిత్రాలతో, ఐదో పేజీలో చిరునవ్వులొలుకుతున్న ఆయన ముఖారవిందంతో, ఆయన రచించిన **'నేను తప్పు చేశానా?', 'శీర్షిక'** కథలతో ఆయనకు నిజంగా నివాళులర్పించారు.

ముఖ్యంగా జూలై, 1997లో 'రచన'లో ప్రచురితమైన *'నేను తప్పు చేశానా?'* చదువుతుంటే వయసు ప్రభావంతో తప్పటడుగు వెయ్యడం ఎంత సహజమో, దాన్ని తప్పించడానికి భగవంతుడి రూపంలో ఆ ఘోరం జరగకుండా ఆపడం బాగా వ్రాశారు. అదే విధంగా 18–5–1990 'స్వాతి' సపరివారపత్రికలో ప్రచురితమైన 'శీర్షిక' కథ. ఒక చిత్రకారుడు రచించిన కథకు మరో ప్రముఖ చిత్రకారుడు (ఇక్కడ 'చంద్ర'గారు) బొమ్మ గీయడం చాలా థ్రిల్లింగ్‌గా ఉంది కదూ! అదే ఆ కథ వ్రాసిన చిత్రకారుడు, నేనే ఈ కథకు బొమ్మ వేసుకోవాల్సి వస్తే ఎలా వేసుకుంటానని ఆలోచిస్తాడేమో!

వసుంధరగారు వ్రాసిన *'జోహారు శిఖిపించమౌళి'* కథ చాలా బాగుంది. పాపం పెద్ద అక్క బిందుకి, బావ శంకరంకి సన్మానం చేద్దామనుకుని నిశ్చయించుకుని, వాళ్లకు తెలియకుండా సర్‌ప్రైజ్ ఇద్దామనుకున్నందుకు – వీళ్లకే పెద్ద సర్‌ప్రైజ్ కదూ – ల్యాప్‌టాప్‌లో రూప చూపించిన వీడియో. చక్కగా మలుపు తిరిగింది కథ.

పి.ఎస్. నారాయణగారి *'అదృష్టం'*, కాకాని చక్రపాణిగారి *'మలిసంధ్యలో విరిసిన మల్లెలు'* – మంచి కథాగమనంతో చాలా చక్కగా సాగాయి.

ఎ.జి.కృష్ణమూర్తిగారి *'కొండంత తిమిరం – గోరంత దీపం'* కథ కూడా సమాజాన్ని, ప్రజల ఆలోచనలు తిట్టుకోకుండా, దేశం అధోగతి పాలవుతుందని బాధపుడుతూ కూచోకుండా, దేశ ఉన్నతిని, సమాజ సౌభాగ్యాన్ని ఎలా మెరుగుపర్చాలనే ఆలోచనలతో వ్రాసిన కథ. కాని ఇది ఎంతవరకూ ఆచరణ సాధ్యమన్నది కూడా ఆలోచించాలి కదూ!

మన తెలుగు సాహిత్యంలో అత్యద్భుతమైన కథకులున్నారు. వివిధ ప్రక్రియలతో, వివిధ పంథాలలో కథలను నడపగల సమర్థులు – అంతే ఆసక్తితో పఠించి, ఆహ్లాదించే పాఠకులూ ఉన్నారు. ఇది తెలుగు జాతి చేసుకున్న అదృష్టం. ఇటువంటి వారు 'రచన'కు దాసోహులవడం – మా పుణ్యం! మేము కూడా అందులో భాగస్తులవడం, మా కాలంలో 'రచన' మా అందరినీ అలరించడం.

నమస్కృతులతో...

– *పోడూరి శ్రీనివాసరావు (హైదరాబాదు)*

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 2. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 3. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 4. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 5. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 7. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 8. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 9. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 10. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 11. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 12. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 16. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 17. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **ఔనా...!** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 20. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 21. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 22. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **వీరవిక్రమార్కము** (అను) **బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 24. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 25. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 26. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 28. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 31. | **అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 32. | **మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 34. | **తెలుగు కవుల అపరాధాలు** | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 35. | **ఒకే ఒక్క మిథునం** *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 600-00 | రు. 500-00 |
| 36. | **కపాల దుర్గం** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **కథావాహిని - 2012** | 22 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 38. | **కుజుడి కోసం** *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | **అగ్రహారం కథలు** | వేదుల సుభద్ర | . . . | రు. 200-00 | రు. 180-00 |
| 40. | **మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు** | కవన శర్మ | . . . | రు. 70-00 | రు. 60-00 |
| 41. | **హంతకత్రయం** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 42. | **రామకాండం** *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 43. | **అజ్ఞాత శత్రువు** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 44. | **తోడు** *(మూడు నవలలు)* | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 45. | **కథావాహిని - 2013** | 23 మంది రచయితలు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 46. | **శత్రుదేవోభవ** | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | **బీనాదేవీయం** | బీనాదేవి | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | **డిటెక్టివ్ వెంకన్న కథలు** | వసుంధర | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 47. | **డిటెక్టివ్ వెంకన్న పరిశోధనలు** | వసుంధం | . . . | రు. 200-00 | రు. 180-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు *రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి* ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of '**VAHINI BOOKS**' payable at 'HYDERABAD'

వాహిని బుక్స్

హైదరాబాద్ - 500044

# కిరణ్ ప్రభ

## చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితాసంపుటి) సౌజన్యంతో

# 'నిన్న'ంటే నాకిష్టం



పగలంతా నాతో నడిచీ
నిద్దర్లోనూ పక్కనే నిలిచీ
నడిరాతిరెప్పుడో మాయమై పోయింది!
చేదు నిజాల్ని భరించీ
తీపి కలలెన్నో అందించీ
ఒక్క రోజుకే పాతబడి పోయింది...!
తన నొంటరిగా వదిలేసీ
ప్రపంచమంతా ముందుకి పరుగిడుతుంటే,
వెనుకడుగే తన విధి రాతని తెలిసీ,
జాలి చూపుల్తో దీనంగా తను చూస్తుంటుంది...!
ఎంతో మందికి తాను
కాలం సెలయేట్లో కొట్టుకు పోయే గులక రాయి
నాకైతే మాత్రం తాను
మనసు పొరల్ని అంటుకున్న సూదంటు రాయి..!
ఆలోచనల్లోకి తప్ప కనుల ముందుకి రాలేని తాను,
చరిత్ర పుటలు తప్ప నేటి వెలుగులు చూడలేని తాను
స్మృతి సీమల్ని తప్ప వర్తమానాన్ని స్పృశించలేని తాను
ఆ 'నిన్న'
నా జ్ఞాపకాల పొత్తిళ్ళలో పసిపాప
అలసిపోయే ఒత్తిళ్ళలో వెన్నెల రేఖ...!!

(ఏప్రిల్ 2003)

రేఖాచిత్రం

# చినికి చినికి గాలివాన

*యాంత్రిక జీవితంలో - మనిషిని మనిషిగా చేయగల మంత్రం - మాట!*
*- వసుంధర*

"మీలాంటి ఒక మహానుభావుడుని తన పరిశోధనలో భాగంగా ఒక మనస్తత్వ శాస్త్రవేత్త అడిగాడుట :

*ప్ర. మీ వృత్తి?*

స. బేంకులో మేనేజర్ని.

*ప్ర. మీ భార్య?*

స. హౌస్ వైఫ్.

*ప్ర. పిల్లలా?*

సం. ఆ, ఇద్దరు.

*ప్ర. కుటుంబానికి బ్రేక్‌ఫాస్ట్ ఎవరు చేస్తారు?*

స. భలే ప్రశ్న! ఇంకెవరు... నా భార్యే! తనేం ఉద్యోగం చేయదు కదా!

*ప్ర. అంటే ఆమె పొద్దున్నే లేవాలి కదా?*

స. హా ఐదింటికి లేవాలి. ఇల్లు వాకిలి శుభ్రం చేసుకొని, పూజా పునస్కారాలు అయిపొయ్యాక, నాకు పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ చేస్తుంది ప్రతిరోజు.

*ప్ర. పిల్లల్ని స్కూలు కెవరు తీసుకెళ్తారు?*

స. ఇంకెవరు, నా భార్యే... తనకేం ఆఫీసు లేదు కదా!

*ప్ర. కూరగాయలు వగైరా మీరు తెస్తారా?*

స. నేను ఉద్యోగం చేస్తున్నా కదా! నా భార్యే పిల్లల్ని స్కూల్లో దించి, షాపింగ్ చేసుకొని వస్తుంది. మీకు ముందే చెప్పాగా, తను జాబ్ చేయదని.

*ప్ర. సాయంత్రం ఆఫీసు నుండి ఇంటికొచ్చాక మీరేం చేస్తారు?*

స. ఏం చేస్తాను, ఆఫీసులో పనిచేసి అలసి వస్తాగదా, అందుకని రెస్ట్ తీసుకొంటాను.

*ప్ర. ఆ టైములో మీ వైఫ్ ఏం చేస్తుంటుంది?*

స. పిల్లల్ని చదివిస్తూ ఉంటుంది. దానికి ముందుగా సాయంత్రం స్కూళ్ళ నుంచి పిల్లలు వస్తారు గనుక, వాళ్ళ కోసం నాస్తా వగైరాలు... రాత్రి భోజనాలయ్యాక పిల్లల హోమ్‌వర్క్... ఆ తర్వాత కిచెన్ శుభ్రపరచుకోవడం... ఏముంది ఇలాంటి పనులే! తను ఏ జాబు చేయదు కదా, ఇంటి పనులన్నీ తానే చూచుకుంటుంది...

*ప్ర. అంటే ఉదయం ఐదు నుంచి రాత్రి పదీ పదకొండు దాకా విసుగు విరామం లేకుండా ఆమె పని చేస్తూనే ఉంటుంది. ఎందుకంటే ఆమెకు జాబ్ లేదు కనుక. కరెక్టేనా?*

స. కరెక్టేనండి బాబు... మా ఆవిడ జాబేం చేయదు.

అయ్యా శ్రీవారూ... మీ వాలకం కూడా అలాగే ఉంది. ఇటు గ్లాసు తీసి అటు పెట్టరు. ఎప్పుడు చికాకు... కోప తాపాలు... ప్రాణం విసుగెత్తిపోతూంది..." అంటూ, తడి చేతుల్ని చీరకొంగుకు తుడుచుకుంటూ పతిదేవులు ఏ ఆసనంలో ఉన్నారో చూద్దామని హాల్‌లోకి వచ్చింది అతుల్య. భర్త మోహనరావు నిద్రలోకి జారుకున్నాడు. మరో పక్కన టీ.వీ.లో ఏదో చర్చ జరుగుతుంది. గొంతులు చించు కుంటూ అందరు ఒకేసారి పోట్లాడుకుంటున్నారు.

వీళ్ళు మారరు అనుకుంటూ టైము చూచింది. తొమ్మిద యింది.

పిల్లలింకా రాలేదు, బర్త్‌డే పార్టీ అని వెళ్ళిన వాళ్ళు... ఈయనగారు ఆఫీసు నుంచి రాగానే టీ తాగి, టీ.వీ. పెట్టు కొని, నిద్ర కుపక్రమిస్తారు.

*ఎంత హాయైన జీవితమో!*

ఉదయం తొమ్మిదన్నర నుంచి రాత్రి ఎనిమిది దాకా బేంకు... ఇంటికి దగ్గర్లోనే ఉంది, నడిచి వెళ్ళగలిగేటంత దగ్గర్లో.

అయినా ప్రపంచంలోని బరువంతా తానే మోస్తున్నట్లు, అలసి సొలసి ఇంటి కొస్తారు.

చిరాకు, పరాకు, కోపం...

అదేమంటే బాసు త్రాష్టుడంటారు. బాసే కాదు, కస్టమర్లు కూడా అన్నీ క్షణాల్లో జరగాలంటారు. ఎవ్వరూ దేనికీ రేపటి దాకా ఆగలేరు. పీకల మీద కూర్చుంటారు. అన్నింటికీ ఉరుకులు, పరుగులూ అంటారు.

"పదేళ్ళుగా బేంక్‌లో పని చేస్తున్నారు కదా, పనికి ఇంకా అలవాటు పడలేదా?" అని తను అంటే, "నీకేం తెలుస్తుంది, ఇంట్లో ఉండేదానివి" అంటారు.

మళ్లీ టైము చూచింది.

తొమ్మిదింబావు.

టీ.వీ. కట్టేసి బాల్కనీలోంచి కిందకు చూచింది అతుల్య.

సొసైటీ పార్టీ ప్లాటులో బర్త్‌డే పార్టీ ఎంతో సందడిగా సాగుతూంది. పిల్లలు, పెద్దలూ, అంతా ఎంతో ఉత్సాహంగా ఉన్నారు, రకరకాల ఆటలాడుతూ.

అతుల్య ఒక అరుపు అరిచింది – "సంగీత, గౌరవ్" అంటూ.

పిల్లలకు వినబడ్డట్టు లేదు. వాళ్ళలో ఎలాంటి కదలికా లేదు.

మళ్ళీ అరిచింది, వాల్యూముని పెంచి.

ఊహుఁ...

విసుక్కుంటూ కిందకు వెళ్ళి, వీపు తట్టి పిలిచింది.

"ఇక రాండి, హోమ్‌వర్క్ చేయాలి" అంటూ ఇద్దర్నీ చెరో చేత్తో పట్టుకొని ఫస్ట్ ఫ్లోర్‌లోని తమ ఎపార్ట్‌మెంట్‌కి లాక్కెళ్లింది.

సంగీతకు ఎనిమిదేళ్ళు, గౌరవ్‌కి ఆరు.

ఈ మధ్యే విశాఖ నుంచి హైదరాబాద్‌కి ట్రాన్స్‌ఫరై వచ్చారు. బేంక్ క్వార్టర్సులో ఉంటున్నారు. మూడు బెడ్ రూములతో బాగానే ఉంది ఫ్లాటు.

పిల్లలకైతే స్నేహితులు దొరికారు వెంటనే, అతుల్యకే ఇంకా ఎవ్వరు ఫ్రెండ్స్ కాలేదు. పరిచయాలున్నాయి కాని, స్నేహితులు ఏర్పడలేదింకా.

"భోజనానికి కూర్చోండి... తర్వాత హోంవర్క్ చేయాలి" అంటూ డైనింగ్ టేబులు మీద అన్నీ అమర్చసాగింది అతుల్య.

పిల్లలిద్దరూ విసుక్కుంటూ డైనింగ్ టేబుల్ దగ్గరకు వచ్చారు.

'ఎంతసేపు ఆడుకున్నా పిల్లలకు తృప్తిగా ఉండదు' అనుకుంది అతుల్య పిల్లల చికాకును చూచి.

హాయిగా నిద్రపోతున్న నాన్నను చూచి తొందరగా పెద్దైతే బాగుండుననిపించింది గౌరవ్‌కి. ఎంచక్కా ఆఫీసుకెళ్ళి రావచ్చు; టీవీ చూస్తూ నిద్రపోవచ్చు; స్కూలు, పాఠాలు, పరీక్షలు, అన్నిటికన్నా బోరింగ్ అయిన హోమ్‌వర్క్ ఉండవు అనుకుంటూ, తినటం మొదలు బెట్టాడు.

ఏదీ నచ్చదు, తిన్నంతసేపూ సణుగుతూనే ఉంటాడు గౌరవ్.

సంగీతకు కూడా తొందరగా పెద్దై డాక్టరు కావాలనుంది. స్కూలు, పాఠాలు, డ్యాన్సు క్లాసులు, తల్లితండ్రుల నిబంధనలు అన్నీ పరమ బోర్‌గా ఉన్నాయి. నాన్న ఆఫీసులో బిజీ ... అమ్మ వంటింటికి, ఇంటి పనులకు పూర్తిగా అంకితమైంది. ఎక్కడకూ తీసుకెళ్ళరు. శెలవ రోజుల్లో నాన్న రెస్టు తీసుకుంటానంటారు. అమ్మేమో వారమంతా ఇంట్లోనే బిజీగా ఉంటూ విసుగెత్తి పోయాను, బయటకెళ్దామంటుంది. ఇద్దరూ పోట్లాడుకుంటారు. చివ్వరకు టీ.వీ.లో సినిమా చూస్తూ ఇంట్లోనే ఉండిపోతారు, అందరూ కామ్‌గా. లేకపోతే దగ్గర్లో ఉన్న ఏదైనా హోటల్‌కి డిన్నర్‌కి వెళ్తారు.

ఏమిటో అంతా చెత్త అనుకుంటూ రొట్టె ముక్కని దాల్‌లో ముంచి నోట్లో పెట్టుకొని, "మమ్మీ ఉప్పు కషాయం" అని ఒక అరుపు అరిచింది.

వంటింట్లో రొట్టెలు చేస్తున్న అతుల్య డైనింగ్ టేబుల్ వద్దకు గబగబా వచ్చి చెంచాతో కొంచెం పప్పు నోట్లో వేసుకుంది. మామూలుగానే, అంటే తన భర్తకు సరిపడేలా, ఉంది. మోహనరావు కొంచెం ఎక్కువగానే ఉప్పు తింటాడు. పిల్లలకు అది సరిపడదు. కొంచెం ఉప్పు తక్కువైతే గగ్గోలు పెడతాడు మోహనరావు.

"బాగుంది తిను తల్లీ... బోల్డెంత హోమ్‌వర్క్ ఉంది. మళ్ళీ పొద్దునే లేవాలి..."

మౌనంగా ప్లేట్‌లోని ఆహారాన్ని గెలుకుతూ ఉండి పోయింది సంగీత.

ఈలోగా గౌరవ్ కాస్తో కూస్తో తిని బెడ్‌రూమ్‌లోకి వెళ్ళాడు.

"గౌరవ్ నేనూ వస్తున్నాను... ఈలోగా పుస్తకాలు తీసి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ఎ.జి.కృష్ణమూర్తి

# భువి నుండి దివికేగిన బొమ్మల చెలికాడు

*అసలు సిసలైన తెలుగు చిత్రానికి*
*అతని సంతకం ఓ సాక్ష్యం!*
*అందమైన అమ్మాయి బొమ్మకు*
*అతడొక చిరునామా!*
*తెలుగు పత్రికలకు*
*అతడు ఒక చిత్రతరువు!*
*సమయ పాలనకు*
*అతడు శిఖరాగ్రుడు!*

సౌమ్యవదనం, మితభాషణం, సహనం, చిరునవ్వు అతని ఆభరణాలు.

ఐదడుగుల నాలుగు అంగుళాల పొడవు. సన్నగా మితంగా ఉండే శరీర సౌష్టవం. చక్కని ముఖం, నల్లని ఒత్తయిన జుట్టు, నల్లని మీసాలు, నల్లని పెదవుల మధ్య తెల్లని సిగరెట్టు, సాధారణ ఫ్యాంటు, షర్టు...

శ్రమ, ఒత్తిడి వల్ల ఏర్పడిన అలసటలో కూడా...
సంతృప్తితో కూడిన ఆనందం అతని సొంతం....
ఈ లక్షణాలన్నీ కలగలిపిన వ్యక్తి...
*కరుణాకర్... ఆర్టిస్ట్ కరుణాకర్!*
నా బొమ్మల చెలికాడు...
నొప్పించక తానొవ్వక తిరుగువాడు
'ఒరేయ్' అంటే పలికే చిత్రకారుడు
'కల' నిజం చేసుకున్న కళాకారుడు
'భువి నుండి దివి కేగిన
బొమ్మల చెలికాడు'....

సంతాప సభను – ఆత్మానందపు సభగా జరిపింది.

ఎన్నో వత్తిడుల మధ్య వున్న నాలో బరువైన ఓ విషాదాన్ని నింపి, స్థబ్దున్ని చేసి, నాతో 'వాడి' వర్ణచిత్రం వేయించి, యీ వ్యాసాన్ని రాయించిన ఘనుడు వాడు. వాడే... వాడే... కరుణాకర్! ఓ మాంఛి చిత్రకారుడు. నేనే కాదు. ఆంధ్రదేశం అంతా గర్వించదగ్గ బొమ్మల చెలికాడు.

రెండు నెలల క్రితం ఫోను చేసి – 'ఒరేయ్ ఆనంద్! నువ్వు పత్రికలో నువ్వు బొమ్మ లెయ్యడం ఆనందంగా ఉందిరా' అన్నాడు...

'ఒరేయ్ కరుణా! నువ్వా... ఏవిటీ హటాత్ పరిణామం?' అన్నా.

'అవున్రా! చాలా కాలానికే ఫోన్ చేశాను... చాలా రోజుల నుండీ చేద్దామనుకుంటు న్నాను... బొమ్మలు అదరగొడు తున్నావ్... పోటీనా?' – పెద్ద నవ్వు....

ఇద్దరం చాలాసేపు నవ్వుకున్నాం...

'ఇప్పుడు టేబిలు మీద నవ్య పుస్తకంలోంచి నీ బొమ్మ చూస్తూ ఫోను చేసాను. చాలా బావుంది'

'నిజంగానా?' – అడిగాను.

'అవున్రా! నిజంగా నిజం! ఎందుకంత అపనమ్మకం. చాలా రోజుల నుండి వెయ్యనంత మాత్రాన... నీమీద నీకా అపనమ్మక మేమిటి....? భలేవాడివే!'

ఏ కథ, ఏం బొమ్మ అని అడగలేదు చాలా కాలానికి ఫోను చేసుకున్న ఆనందంలో... ఫ్...!

'ఇలా ఫోనుల్లో మాట్లాడుకుంటే సరిపోతుందా?' – నా ప్రశ్న.

'కలుసుకుందాంరా! కలుసుకుందాం! బిజీ జీవితాల మధ్య మనం కలుసుకోలేకపోతున్నాం... అంతే!' అన్నాడు.

'సరేగానీ! ఎప్పుడూ బొమ్మలు గురించి మాట్లాడుకునే మనం, యీసారి మనసు విప్పి చాలా మాట్లాడుకుందాం! నీ లాంగ్ పెండింగ్ డిజైర్ – కలిసి భోంచేద్దాం' అన్నాడు.

'సరేరా! తప్పకుండా! ఒరేయ్ కరుణా! నువ్వేసిన అందమైన అమ్మాయి బొమ్మ నాకు కావాల్రా... నా రూంలో పెట్టుకోవాలి... ఆc... అన్నట్టు ఎప్పుడు కలుద్దాం?' – నా ప్రశ్న.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



'జ్యోతి' రాఘవయ్యగారి స్మారక ఆహ్లాదకర కథల పోటీలో బహుమతి (₹1500/-) పొందిన కథ

# చిన్నారి దంపతులు

ముక్త్యాల దాకా ఉత్తర వాహినిగా వచ్చిన కృష్ణమ్మ అక్కడ కొచ్చేసరికి ఎడమచేతి మీదుగా ఒంపు తిరిగి తూర్పు ముఖంగా సాగిపోతుంది.

సరీగ్గా ఆ ఒంపుదగ్గరే నది ఒడ్డుమీద తూర్పుముఖంగా ఉన్న రాజావారి కోట శత్రుదుర్భేద్యంగా కన్పిస్తుంది.

కోటకు ఉత్తర ఈశాన్యంగా వడిశేల వేటు దూరంలో రాజావారి ఇష్టదైవం ముక్తేశ్వరుడు కొలువుతీరి ఉన్నాడు.

స్వామివారి దర్శనం చేసుకొని నదివైపుగా కొంతదూరం ముందుకెళితే నాలుగు వీధుల కూడలి వస్తుంది. ఆ కూడలి మధ్యన విశాలమైన మర్రిచెట్టు క్రింద శిల్పకళాతోరణంతో తీర్చిదిద్దిన చలువరాయి మండపం ఒకటి హృద్యంగా కనబడుతుంది.

మర్రిచెట్టు చుట్టూ మూడు అడుగుల ఎత్తున విశాలమైన నాపరాతి అరుగు ఏర్పాటు చేయబడిఉంది.

ఆరు ఋతువుల్లోనూ ఆ అరుగు మీద యాత్రికులో, బాటసారులో, గ్రామస్తులో సేదదీరుతూ కన్పిస్తుంటారు.

ఆ మండపం నుండి మరికాస్త ముందుకు వెళితే ఒడ్డుమీద నుండి నది నీళ్ళలో దాకా తీర్చిదిద్దిన నాపరాతి మెట్లు మనుషుల అడుగుల రాపిడితో నున్నగా మెరుస్తూ కన్పిస్తాయి.

మండపం నుండి దక్షిణ నైరుతిగా కొంత ముందుకు వెళితే శూలాలు పాతిన వీరగద్దె, ఆ గద్దెకు పడమరగా చెన్నకేశవ స్వామి ఆలయం కన్పిస్తాయి.

ఆ ఆలయం ముందు నుండి మరికొంత ముందుకు సాగితే రాజావారి కోట సింహద్వారం వస్తుంది. ఆ సింహద్వారం దాటి లోపలికి అడుగిడగానే నాపరాళ్ళు పరచిన విశాలమైన ప్రాంగణం చుట్టూ దీర్ఘచతురస్రాకారంలో మూడు అంతస్తులుగా నిర్మించిన కోట మౌన గంభీర్యంగా కన్పిస్తూ చూడగానే ఎంతటి వారికైనా గుండెలోతుల్లో నుండి ఓ విధమైన భక్తితో కూడిన భయం వెలికి దూసుకొస్తుంది.

సింహద్వారానికి ఎదురుగా తూర్పుముఖంగా ఉన్న కోట ముందు భాగం రెండో అంతస్తు దాకా ఎదిగి శాఖోపశాఖలుగా విస్తరించిన వెలగ చెట్ల ద్వయం ఆ కోటకు పడుతున్న ఆకుపచ్చ ఛత్రంలా భాసిస్తుంటే, చెట్ల నిండుగా గుత్తులు, గుత్తులుగా దిగిన వెలగపండ్లు వెండిముద్దల్లా గాలికి ఊగుతూ రాజావారి సిరి, సంపదను సూచిస్తున్నాయి.

కోట నైఋతి దిశలోని రెండో అంస్తులోని శయన మందిరంలో నిదురించిన రాజావారు వేకువనే నిదురలేచి కనులు తెరిచీ, తెరువగానే అటు పరవళ్ళుతొక్కుతూ సాగిపోయే కృష్ణమ్మ, ఇటు ముక్తేశ్వరాలయ శిఖరదర్శనం జరిగిపోతుంది. ఆ తరువాతనే రాజావారి దినచర్య ఆరంభమవుతుంది.

✪ ✪ ✪

రాజావారు రాచకార్యాలమీద గ్రామాంతరం వెళితే తప్ప తను కోటలో ఉన్నప్పుడు ప్రతిరోజు మధ్యాహ్నం సహపంక్తి భోజనం జరుగుతుంది.

అది ముక్త్యాల కోటకున్న ప్రత్యేకమైన సాంప్రదాయం.

ప్రస్తుతం రాజావారు కోటలోనే ఉన్నారు.

ఎప్పటి మాదిరిగానే ఆరోజు మధ్యాహ్నం వేళ మంగళస్నానం ఆచరించిన రాజావారు తెల్లటి ఛాయగల మేనికి ఎర్రటి పట్టువస్త్రం కట్టుకొని వంటినిండుగా ధవళకాంతులతో మెరిసిపోతున్న కాశ్మీర్ శాలువా వల్లెవాటు వేసుకొని, విశాలమైన ఫాలభాగంలో ఊర్ధ్వపుండ్రాలు దిద్దుకొని మేడదిగి వచ్చి భోజనశాలలో ఉన్న ఉచితాసనం మీద కూర్చున్నారు.

రాజావారి అనుమతి తీసుకున్న పరిచారకుడొకడు సింహద్వారం ముందు ఉన్న ఎత్తు అరుగుల మీదుగా నడిచి చెన్నకేశ్వర స్వామి ఆలయం దిశగా ఏర్పాటుచేసి ఉన్న ఓ పెద్ద కంచు గంటను మ్రోగించాడు.

ప్రకంపనలు సృష్టించిన ఆ గంటానాదం సద్దుమణిగిన వెంటనే, "శ్రీశ్రీశ్రీ రాజావారు భోజనానికి కూర్చుంటున్నారహో!" అంటూ దిక్కులు దాటిపోయేలా పొలికేక వేస్తూ తెలియజేశాడు.

ఆ పిలుపు కోసమే ఎదురుచూస్తూ మర్రిచెట్టు గద్దె మీద కూర్చున్న వాళ్ళంతా వడివడిగా కోటవైపు అడుగులు వేశారు.

వెళ్ళినవాళ్ళంతా దీర్ఘచతురస్రాకార భోజనశాలలో పరిచి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

శిరంశెట్టి కాంతారావు

# పాత 'రచన'లు పొందే విధానం

**చా**లాకాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| బైండ్ నెం | | సంచికలు | వెల | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 20. | జనవరి '05 - డిసెంబర్ '05 | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 21. | జనవరి '06 - డిసెంబర్ '06 | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 22. | జనవరి '07 - డిసెంబర్ '07 | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 23. | జనవరి '08 - డిసెంబర్ '08 (విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 24. | మార్చి '09 - డిసెంబర్ '09 (విడి సంచికలు) | 10 | రు. 250/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 25. | జనవరి '10 - డిసెంబర్ '10 (విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 26. | జనవరి '11 - డిసెంబర్ '11 (విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 27. | జనవరి '12 - డిసెంబర్ '12 (విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |

పాతసంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్/సెట్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేషన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డరు/మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'M/s.RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిష్టర్ పోస్టు ద్వారా పంపగలము.

ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.


## కాపీలు లభ్యం!




పూర్తిగా బాపుగారి దస్తూరీలో – రచయిత, వసుంధర, జంపాల చౌదరి గారల ముందుమాటలతో –
1/4 డెమీ సైజులో 42 పేజీలతో అతితక్కువ ధరకు లభ్యం! 'ఒకేఒక్క మిథునం' పుస్తకం కావలసిన వారు కనీసపక్షం 10 కాపీలు కొనాలి – ఒకటి మీకూ, మిగిలిన తొమ్మిదీ మీ స్నేహితులకూ, బంధువులకూ బహూకరించడానికి! 10 కాపీలూ ₹ 500/–లకే లభ్యం! ఎమ్.ఓ/మల్టీసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ₹ 500/– పంపితే, ఖర్చులు భరించి, రిజిష్టర్డు పోస్టులో పంపబడగలవు. V.P.P. పద్ధతి *లేదు!*

Multi-City Cheque/DD to be drawn in favour of **"VAHINI BOOKS"** payable at "Hyderabad" and sent to : Vahini Books, 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 44



Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020

ప్రాంతీయ భాషల్లో వార్తా ప్రసారాల ప్లాటినం జూబ్లీ
సందర్భంగా ఆకాశవాణి న్యూస్ సర్వీసెస్ డివిజన్ వారు
ప్రసిద్ధులైన కొందరు
న్యూస్ రీడర్లను సత్కరించారు



న్యూ ఢిల్లీ : అక్టోబరు 1, 2013
ప్రసారభారతి సి.ఇ.ఓ. శ్రీ జవహర్ సర్కార్ నుండి
సత్కారం అందుకుంటున్న
డి. వెంకట్రామయ్య


DETECTIVE VENKANNA KADHALU (Anthology of Short Stories)
by VASUNDHARA
అపరాధ పరిశోధన
మాస పత్రికలో ప్రచురింపబడిన కథలు
నా అభిమాన హీరో వెంకన్న!
ISBN 978-81-928000-4-2
Pages : 156
Price : Rs. 180/-
డిటెక్టివ్ వెంకన్న కథలు ✪ వసుంధర
డిటెక్టివ్ వెంకన్న కథలు
వసుంధర


DETECTIVE VENKANNA PARISODHANALU (Eight Noveletts)
by VASUNDHARA
అపరాధ పరిశోధన
మాస పత్రికలో ప్రచురింపబడిన నవలికలు
వెంకన్నా-! పిచ్చివేషాలు వేయకు- అసలే షేర్‌ఖాన్‌ని! కదిలితే కాల్చేస్తా!
ఆ మాట అనాల్సింది నేన్రా!
ISBN 978-81-928000-5-9
Pages : 198
Price : Rs. 200/-
డిటెక్టివ్ వెంకన్న పరిశోధనలు ✪ వసుంధర
డిటెక్టివ్ వెంకన్న పరిశోధనలు
వసుంధర